సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
బుధవారం,29 జనవరి 2025 8 పేజీలు

## హెల్మెట్ ఆవశ్యకతను వివరించిన జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి




**ఏలూరు,మేజర్‌న్యూస్ :** హెల్మెట్ ధరించడం తలకు భారంగా భావించవద్దు రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా మంగళవారం ఏలూరులో నిర్వహించిన హెల్మెట్ ర్యాలీలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ఆవశ్యకతను వివరించారు. ఈ సందర్భంగా హెల్మెట్ లేకుండా బైక్‌లపై వెళ్ళుతున్న ద్విచక్ర వాహనదారులను స్వయంగా ఆపి హెల్మెట్ ప్రాముఖ్యాన్ని,ఆవశ్యకతను వివరించి వారికి హెల్మెట్లను అందజేశారు. కొత్త బస్టాండ్, జూట్ మిల్లు, పాత బస్టాండ్

- తరువాయి 2లో..

## హెల్మెట్ ధరించండి ..

# సురక్షితంగా గమ్యం చేరండి




**- హెల్మెట్ భారం కాదు - అది మన బాధ్యత**

**- బైక్ ర్యాలీలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ,ఎమ్మెల్యే బడేటి చంటి**

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** వాహనాలు నడిపే ప్రతిఒక్కరూ విధిగా హెల్మెట్, సీటు బెల్ట్ ధరించాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా మంగళవారం రవాణాశాఖ ఆధ్వర్యంలో ఏలూరులో చేపట్టిన బైక్ ర్యాలీని స్థానిక పోలీస్ పెట్రోల్ బంకు వద్ద జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి, ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య(చంటి)తో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా జిల్లాకలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. శ్రద్ధ వహించండి అనే నినాధంతో రోడ్డు భధ్రతపై నెలరోజులపాటు ప్రతిరోజు వివిధ రూపాల్లో అవగాహన కలిగించే అంశాలపై రోడ్డు భధ్రతా మాసోత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతినెలా జిల్లాస్థాయిలో రోడ్డుభధ్రతపై సమావేశాలు, కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతున్నాయని చెప్పారు. జిల్లాలో గత ఏడాది కాలంలో 595 రోడ్డు ప్రమాదాలు జరగ్గా 290మంది మరణానికి గురికాగా మరో 628 మంది క్షతగాత్రుల య్యారన్నారు. వీటిని దృష్టిలో పెట్టుకొని ముఖ్యంగా ద్విచక్ర

- తరువాయి 2లో..




## అగ్నికుల క్షత్రియుల సంక్షేమ అభివృద్ధికి తోడ్పాటు అందించాలి

**కలిదిండి,మేజర్‌న్యూస్:** అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్‌కి నిధులు కేటాయించి అగ్నికుల క్షత్రియ సంక్షేమ అభివృద్ధికి తోడ్పాటును అందించాలని ఉండవల్లిలోని తన నివాసంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిరాష్ట్ర మానవ వనరులు అభివృద్ధి ఐటి, కమ్యూనికేషన్ శాఖ మంత్రి నారా లోకేష్ నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ కార్యక్రమంలో రాష్ట్ర అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అంద్రాజు శ్రీనివాసరావు కలసి వినతి పత్రం అందించి నిధులు కేటాయించాలని కోరగా దానికి మంత్రి నారా లోకేష్ సానుకూలంగా స్పందించారని ఒక ప్రకటనలో తెలియజేశారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి రాజశేఖర్ విజయానికి కృషి చేయాలి..



**భీమడోలు,మేజర్‌న్యూస్:** ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం నుంచి శాసనమండలి సభ్యునిగా పోటీ చేస్తున్న పేరాబత్తుల రాజశేఖర్ మంగళవారం మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా. భీమడోలు లోని టీడీపీ కార్యాలయంలో ఆయన ఉంగుటూరు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని టిడిపి బూత్ కమిటీ సభ్యులు, ముఖ్య నాయకులతో సమావేశ మయ్యారు. కార్యక్రమానికి శాసనమండలి సభ్యులు వేపాడ చిరంజీవి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా రాజశేఖర్‌ను టిడిపి నాయకులు కార్యకర్తలకు ఆ పార్టీ ఏలూరు పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు పరిచయం చేశారు. ఈ సందర్భంగా రాజశేఖర్ విజయానికి పట్టభద్రులు కృషి చేయాలని కోరారు. దీనిలో భాగంగా టిడిపి బూత్ కమిటీ సభ్యులు, ముఖ్య నాయకులు తమతో పాటు ఇతరుల సైతం రాజశేఖర్‌కి ఓటు వేసి గెలిపించే బాధ్యత తీసుకోవాలని కోరారు.

## 31న సిఎం పెనుగొండ పర్యటన

# ఏర్పాట్లు పరిశీలన

**- శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం**




**పెనుగొండ,మేజర్‌న్యూస్:** పెనుగొండ శ్రీ నగరేశ్వర, మహిషాసురమర్దిని శ్రీ వాసవికన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు జనవరి 31న నిర్వహించే శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొననున్నారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లలో భాగంగా మంగళవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మీ, జెసి రాహుల్ కుమార్ రెడ్డి తొలుత పెనుగొండ వ్యవసాయ మార్కెట్ యార్డు నందు హెలిపాడ్ స్థలాన్ని పరిశీలించి ఆర్ అండ్ బి, మార్కెట్ యార్డ్ అధికారులకు పలు సూచనలు చేశారు. హెలిపాడ్‌ను పటిష్ట

- తరువాయి 2లో..

# దోమల నివారణకు తక్షణ చర్యలు తీసుకోవాలి

**ఇరగవరం,మేజర్‌న్యూస్ :** ప్రస్తుత కాలంలో గ్రామాల్లో దోమల విజ్రంబిస్తున్నందున తక్షణ చర్యలు తీసుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఏ.శ్రీనివాస్ పంచాయతీ అధికారులను ఆదేశించా రు. పంచాయతీ సిబ్బంది అప్రమత్తగా ఉంది దోమలు వ్యాపిప్తి చెందకుండా తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. దోమకాటు వలన వివిధ వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున ప్రజలను అప్రమత్తం చేయాలని కోరారు. పంచాయతీ సిబ్బందితోపాటు ఆరోగ్యసిబ్బంది సహాయ తీసుకోవాలని చెప్పారు. వీదులలో బ్లీచింగ్,మాలదిన్ వంటి మందులతో నివారణా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. డ్రైనేజిలు పొంగిపోర్లే చోట దోమలు వృద్ధి చెందుతాయని డ్రైనేజిలు, సైడుబోదెలలలో నీటి నిలువలు లేకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఇంటి పరిసరాలలో నీటి గుంటలు లేకుండా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు.




## ఆదిత్య యూనివర్సిటీ సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులు ఫీల్డ్ ట్రిప్‌లో భాగంగా జియోలాజికల్ మార్వెల్స్ సందర్శన

గండేపల్లి, మేజర్‌న్యూస్ : ఆదిత్య విశ్వవిద్యాలయంలోని సివిల్ ఇంజనీరింగ్ రెండవ సంవత్సరం విద్యార్థులు డిపార్ట్‌మెంట్ ఆఫ్ సివిల్ ఇంజనీరింగ్ మార్గదర్శకత్వంలో జియోలాజికల్ ఫీల్డ్ ట్రిప్‌ను ప్రారంభించినట్లు విభాగాధిపతి డా. బి.రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. ఈ ప్రాంతంలోని ముఖ్యమైన భౌగోళిక నిర్మాణాలను అన్వేషించడంపై ఈ పర్యటన దృష్టి సారించింది. విద్యార్థులు కళాశాల పరిసర ప్రాంతం రామేశంపేట లోని లేటరైట్ నిక్షేపాలు సందర్శించారు, అక్కడ వారు లేటరైట్ ఏర్పడటానికి దారితీసే భూగర్భ ప్రక్రియలు మరియు దాని ఇంజనీరింగ్ ప్రాముఖ్యత అధ్యయనం చేశారు. వారు గౌరీపట్నం లో బసాల్ట్ మరియు సున్నపురాయి నిర్మాణాలను కూడా సందర్శించారు. ఈ పదార్థాల భౌగోళిక లక్షణాలు మరియు పారిశ్రామిక ప్రాముఖ్యతపై వారి అవగాహనను విస్తృతం చేశారు. ఈ విద్యా యాత్ర విద్యార్థులకు తరగతి గది అభ్యాసాన్ని వాస్తవ-ప్రపంచ భౌగోళిక నిర్మాణాలతో అనుసంధానించడానికి విలువైన అవకాశాన్ని అందిస్తుందని, విద్యార్థులకు ఈరంగంలో వారి జ్ఞానాన్ని మెరుగుపరుస్తుంది అని డా. రామ్మోహన్ రెడ్డి అన్నారు.

## రహదారి భద్రతా వారోత్సవాలలో భాగంగా ఆదిత్య విద్యార్థినుల బైక్ ర్యాలీ

**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక సాంబమూర్తినగర్‌లో నగర్‌లో గల ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల ఎన్.ఎస్.ఎస్. విద్యార్థినులు మంగళవారం రోడ్డు రవాణా సంస్థ మరియు సెట్‌రాజ్ సంయుక్తంగా నిర్వహిస్తున్న 'బైక్ ర్యాలీ'లో విధిగా హెల్మెట్ ధరించాలి అనే నినాధంతో విద్యార్థినులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ మరియు పి.జి. కళాశాల అకడమిక్ డైరెక్టర్ డా॥ బి.యి.వి.యల్ నాయుడు స్పందిస్తూ మీ భద్రత మరియు ఇతరుల భద్రత కోసం ట్రాఫిక్ నియమాలపై అవగాహన అవసరమని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ మాట్లాడుతూ ప్రతి పౌరుడు రహదారి భద్రత అవశ్యకతను తెలుసుకోవాలి. డ్రైవింగ్ పై పూర్తి అవగాహన కలిగినప్పుడు మరియు డ్రైవింగ్ లైసెన్స్ వున్నవారు మాత్రమే రోడ్లపై వాహనాలను నడిపి పోలిసువారికి సహకరించాలని అన్నారు. డ్రైవింగ్ చేస్తున్నపుడు హెల్మెట్ తప్పనిసరి అని అన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీ జి.నాగ శ్రీకాంత్ మాట్లాడుతూ రహదారి భద్రతా వారోత్సవాలలో పాల్గోన్న ఎన్. ఎస్.ఎస్. వాలంటీర్లను అభినందించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా సూపరింటెండ్ ఆఫ్ పోలీస్ వి.బిందుమాధవ్, డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమీషనర్ కె.శ్రీధర్ మరియు సి.ఇ.ఒ ఆఫ్ సెట్‌రాజ్ కె.వి.యస్. విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఈ 'బైక్ ర్యాలీ' లో ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల ఎన్.ఎస్. ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ పి.సురేఖ దేవి, ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు, అధిక సంఖ్యలో విద్యార్థినులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో డొక్కా సీతమ్మ క్యాంటీన్లో అన్నదానం

**జగ్గంపేట,మేజర్‌న్యూస్ :** జగ్గంపేట నియోజకవర్గ కేంద్రమైన జగ్గంపేటలో పాత పోలీస్ స్టేషన్ వద్ద ప్రతీ మంగళవారం జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ మరియు తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ ఉచిత క్యాంటీన్ ను నిర్వహిస్తున్నారు. ఈ డొక్కా సీతమ్మ క్యాంటీన్ ద్వారా 400 మంది భోజనాలు స్వీకరించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో గత ఎన్నికల అనంతరం నుండి ఈ డొక్కా సీతమ్మఅన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నారు .ఈ కార్యక్రమంలోరాజనాలశ్రీను,సూరపురెడ్డి నరేష్,మాదారపు వీరబాబు, అంకం ఓం ,గంధం శ్రీనివాస్, సత్తి సోమరాజు,రాపెటీ చిట్టిబాబుఇతరనాయకులు పాల్గొన్నారు.

## రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమం

**అల్లవరం, మేజర్ న్యూస్ :** స్థానిక రవితేజ జూనియర్ కాలేజీ నందు రోడ్ సేఫ్టీ , మత్తు పదార్థాల దుష్ప్ర భావాలు మరియు సైబర్ నేరాల మీద అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అమలాపురం రూరల్ సిఐ ప్రశాంత్ కుమార్ మరియు అల్లవరం ఎస్సై హరీష్ కుమార్ పాల్గొన్నారు. ప్రతిఒక్కరూ రహదారి భద్రత నియమాలు పాటించాలని, రాష్ డ్రైవింగ్, త్రిబుల్ రైడింగ్ చేయరాదన్నారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, ఆన్‌లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని, ప్రలోభాలకు గురిచేసే ప్రకటనలకు మోసపోవద్దన్నారు.

## పారిశుధ్య పనుల పరిశీలన

**కాకినాడ, మేజర్ న్యూస్ :** ప్రజాసమస్యల పరిష్కారానికి పెద్ద పీట వేస్తూ.. కాకినాడ నగరపాలక కమిషనర్ భావన ఐఏఎస్ మంగళవారం తెల్లవారుజాము నుంచి పలు ప్రాంతాల్లో పర్యటించారు. దీనిలో భాగంగా నగరంలోని గాంధీనగర్, మార్కెట్ తదితర ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణను పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. తడి, పొడి చెత్త సేకరణపై ఆరా తీశారు.

# వైసీపీని బలోపేతం చేద్దాం

**ఏలూరు,మేజర్‌న్యూస్:** ఏలూరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ మామిడిపల్లి జయప్రకాష్ ఆధ్వర్యంలో మంగళవారం సమావేశం జరిగింది. పార్టీ నగర అధ్యక్షులు, వివిధ అనుబంధ సంఘ అధ్యక్షులు, జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థల్లోని అధ్యక్షులు, కార్యదర్శులు అలాగే రాష్ట్రస్థాయి నాయకుల తో కార్యదర్శులు సమావేశం ఏర్పాటు చేసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి జగన్ మోహన్ రెడ్డి ఆదేశానుసారం పనిచేస్తామని జయప్రకాష్ వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్క నాయకులు అభిమానులు పార్టీ విజయాన్ని కృషి చేస్తామని అందరూ ప్రతిజ్ఞ చేసారు. ఈ సందర్భంగా ఏలూరు నగర అధ్యక్షులుగా ఇటీవల నియమితులైన మాజీ డిప్యూటీ మేయర్ గుడి దేశి శ్రీనివాసరావును పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ ఎన్ సుదీర్ బాబు, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ నెరుసు చిరంజీవులు తదితరులు పాల్గొన్నారు.



## హెల్మెట్ ఆవశ్యకతను వివరించిన జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి

మొదటిపేజి తరువాయి

ప్రాంతాల్లో హెల్మెట్ లేకుండా బైక్ లపై వెళ్ళుతున్న వారిని గుర్తించి హెల్మెట్ ఆవశ్యకతను వివరిస్తూ హెల్మెట్ ధరించి సురక్షితంగా గమ్యానికి చేరాలని హితవుపలికారు.హెల్మెట్ ధరించడం తలకు భారంగా ఎంతమాత్రం భావించవద్దని సూచించారు.

## హెల్మెట్ ధరించండి .. సురక్షితంగా గమ్యం చేరండి

మొదటిపేజి తరువాయి

వాహనచోధకులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించేలా చర్యలు చేపట్టామన్నారు. హెల్మెట్ ధరించని వారిపై అపరాధ రుసుం విధించబడుతుందని ఆయా పరిస్థితులను బట్టి వారి లైసెన్సులు కూడా రద్దుచేయడం జరుగుతుందన్నారు.మొదటిసారిగా వెయ్యి రూపాయలు జరిమాన కలెక్టరేట్ తోపాటు అన్ని ప్రభుత్వ శాఖల్లో ద్విచక్రవాహనం కలిగిన ప్రతి ఉద్యోగి హెల్మెట్ ధరించి కార్యాలయాలకు హాజరు కావాలని ఇప్పటికే ఆదేశించామన్నారు. ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య(చంటి) మాట్లాడుతూ హెల్మెట్ ధరిస్తే రోడ్డు ప్రమాదాల సమయంలో ప్రాణాప్రాయం నుంచి బయటపడ వచ్చన్నారు.

రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువగా తలకు గాయాలతో మరణాలు సంభవిస్తున్నట్లు గణంకాలు తెలుపుతున్నాయని దీనిని దృష్టిలోఉంచుకొని వాహనచోధకులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనం నడపాలన్నారు. ప్రస్తుతం వాహనాల సంఖ్యపెరిగి ట్రాఫిక్ రద్దీ ఎక్కువకావడంతో రోడ్డు ప్రమాదాలు కూడా పెరుగుతున్నాయని ఈ దృష్ట్యా ప్రజల్లో హెల్మెట్ వినియోగంపై అవగాహన కలిగించవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మొదటి సారిగా అపరాధ రుసుం విధించాలని తదుపరి అదే తప్పుచేస్తే వారి లైసెన్సు అధికారులు రద్దుచేస్తారన్నారు. మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వకూడదని సూచించారు.ఈ ర్యాలీలో నగరపాలక సంస్థ కో-ఆప్షన్ సభ్యులు ఎస్. ఎం.ఆర్.పెదబాబు, మాజీ కార్పొరేటర్ చోడే వెంకటరత్నం,ఇన్ చార్జి ఉప రవాణా కమీషనరు కె.ఎస్.ఎం.వి. కృష్ణారావు,ఆర్డిఓ అచ్యుత అంబరీష్, డిఎస్పీ డి.శ్రావణ్ కుమార్, డిఎంహెచ్ఓ డా.మాలిని, అధనపు డిఎంహెచ్ఓ డా.నాగేశ్వరరావు, సాయిస్వర్ణ హొండా షోరూం అధినేత సోమేశ్వర రావు, పలువురు పోలీస్, రవాణా శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## 31న సిఎం పెనుగొండ పర్యటన ఏర్పాట్లు పరిశీలన

మొదటిపేజి తరువాయి

పరచడంతో పాటు, చుట్టుపక్కల ఉన్న పొదలను తొలగించి శుభ్రం చేయించాలని ఆదేశించారు. అనంతరం శ్రీ నగరేశ్వర, మహిషాసురమర్ధిని శ్రీ వాసవికన్యకా పరమేశ్వరి అమ్మ వారి దేవస్థానంను సందర్శించి నగరేశ్వర స్వామిని దర్శించుకున్నారు. వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించి హారతిని అందజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్,జిల్లా ఎస్పీ, జెసి లకు శేష వస్త్రాలను కప్పి ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వచనాలు పలికారు. ఆలయం మొత్తం పరిశీలించిన అనంతరం, ఆలయానికి ఆనుకుని ఉన్న నిత్యాన్నదాన సత్రం ప్రాంగణంలో జనవరి 31న హెూమం నిర్వహించే ప్రాంతాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం శ్రీ వాసవి ధామ్ ను సందర్శించి 90 అడుగుల కన్యకా పరమేశ్వరి అమ్మవారి పంచలోహ విగ్రహాన్ని దర్శించుకున్నారు. ఆలయ సెక్రటరీతో కార్యక్రమ వివరాలపై చర్చించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ వి.భీమారావు, ఆర్డిఓ దాసిరాజు, డి.ఎస్.పి డాక్టర్ శ్రీ వేద,జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారి ఇ.వి సుబ్బారావు, దేవాలయాల తనిఖీ అధికారులు వి.వెంకటేశ్వరరావు, జి.ప్రసాద్, తహసిల్దార్ అనిత కుమారి, ఎంపీడీవో టి.ఎస్ మూర్తి, శ్రీ వాసవి దామ్ సెక్రటరీ కె.రాజా, పెనుగొండ సిఐ ఆర్.విజయ్ కుమార్, ఎస్.ఐగంగాధర్,ఆర్అండ్‌బి అధికారులు, మార్కెట్ యార్డ్ అధికారులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కోకో పంటపై ఐపిఎం బృందం అధ్యయనం





**పెదవేగి, మేజర్ న్యూస్ :** బెంగళూరు కు చెందిన ఐపిఎం (ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ప్లాంటేషన్ మేనేజ్మెంట్) సంస్థకు డైరెక్టర్ అయిన ప్రొఫెసర్ జాన్ మనో కాజ్,వారి బృందం సభ్యులు సైంటిస్ట్ డాక్టర్ కె నరేంద్ర, డాక్టర్ ఈ నబి రసూల్ మంగళవారం పెదవేగి మండలం ఒంగూరు గ్రామాల్లో పర్యటించారు. జిల్లాలోనీ కొకో తోటలను సంశీలించి రైతులకు వస్తున్న ధరల గురించి అధ్యాయనం చేయడానికి వచ్చారు. ఈ సందర్భంగా డిహెచ్ఓ,హెచ్ ఓ ఆధ్వర్యంలో పెదవేగి ముడలంలో వంగూరు (గ్రామంలో జాస్తి రాజన్న బాబు తోటలో కొకో పంటపైన శిక్షణ కారక్రమం ,కొకొ ధరలపై చర్చాగోష్టి కార్యక్రమం,కొకో తోటలను పరిశీలించడం. జరిగినది. వీరు రైతుల నుంచి, ట్రేడర్స్ నుండి,మండలాల వారీగా రైతుల నుండి అభిప్రాయలు సేకరించారు. అంతర్జాతీయ మార్కెట్ ధరలను ఆశించి అనుసరించి కొకొ గింజల ధరను నిర్ణయించటం పై కూడా రైతులతో ముఖాముఖి చర్చించి వారి అభిప్రాయాలను కూడా తెలుసుకొన్నారు. ఆయిల్ ఫామ్ పంటకు అనుసరిస్తున్న జోనల్ విధానానికి కొకో పంటకు ఆమలు చేయడంపై జరిగే సాధ్య అసాధ్యాలను పరిశీలించడం జరిగినది. ఉద్యాన శాఖ అమలు చేస్తున్న వివిధ రాయితీ కార్యక్రమాలను రైతులకు జిల్లా ఉద్యాన శాఖ అధికారి డాక్టర్ ఎస్ రామ్మోహన్ పూర్తి అవగాహన కల్పించారు. వివిధ మండలాలు నుండి వచ్చిన రైతులు తను అభిప్రాయాలను తెలియచేశారు.అధ్యయనానికి వచ్చిన 'బృందం వీరు 15 రోజులలో కో కో పంటపై రైతులతో చర్చించిన విషయాన్ని ప్రభుత్వానికి ఒక నివేదిక గా సమర్పించనున్నారు.

## 4వ రోజుకు చేరిన మెయిన్స్ మొదటి విడత పరీక్షలు



**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్ :** జాతీయ సాంకేతిక విద్యా సంస్థల్లో ప్రవేశాలకు గానూ నిర్వహిస్తున్న జెఈఈ మెయిన్స్ మొదటి విడత పరీక్ష పరీక్షలు కొద్ది రోజుల విరామం తరువాత మంగళవారం తిరిగి ప్రారంభమయినాయి. నాలుగవ రోజు మంగళవారం ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా వ్యాప్తంగా తాడేపల్లిగూడెంలో రెండు , భీమవరంలో ఒకటి, ఏలూరులో రెండు, నరసాపురంలో ఒకటి మొత్తం ఆరు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయగా తాడేపల్లిగూడెంలో వాసవి ఇంజనీరింగ్ కళాశాలలో రెండు పూటల పరీక్ష నిర్వహించగా ఉదయం జరిగిన పరీక్షకు 220 మందికి 219 మంది, సాయంత్రం జరిగిన పరీక్షకు 220 మందికి గానూ 218 మంది పరీక్షకు హాజరు అయినట్లు కళాశాల ఇన్ ఛార్జ్ ప్రిన్సిపాల్ మరియు చీఫ్ సూపరింటెండెంట్ డాక్టర్ రాంబాబు తెలిపారు. పరీక్ష కేంద్రం చీఫ్ కో ఆర్డినేటర్ ఎన్.రాజశేఖర్, కో ఆర్డినేటర్ నటరాజ్, సిస్టమ్ అడ్మిన్ కొల్లా సురేష్ మరియు టీసీఎస్ సంస్థ ప్రతినిధులు పరీక్షా నిర్వహణను పర్యవేక్షించారు.

## 30న పశుసంవర్ధక శాఖచే క్విజ్,వ్యాసరచన పోటీలు

**ఏలూరు,మేజర్ న్యూస్:** ఈ నెల 14 నుండి 30 వరకు జరుగు జంతు సంక్షేమ పక్షోత్సవాలు , జీవజంతు కళ్యాణ్ దివాస్ సందర్భంగా 30వ తేదీ మధ్యాహ్నం 3 గం.లకు ఏలూరు నందు ఫెన్షన్ లైన్ పశువుల ఆసుపత్రి దగ్గర ఉన్న సెయింట్ మైఖేల్స్ ఎయిడెడ్ ప్రైమరీ స్కూల్ లోని పిల్లలకు క్విజ్,వ్యాసరచన పోటీలు నిర్వహిస్తూన్నారు. జంతువులపట్ల పెంపొందించుకోవల్సిన ప్రేమ, తీసుకోవల్సిన జాగ్రత్తలు మొదలగు అంశాలపై పిల్లలకు అవగాహన కల్పించనున్నట్టు పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డా.పి. సుబ్రహ్మణ్యం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## నేడు ఏలూరులో విభిన్న ప్రతిభావంతుల కొరకు ప్రత్యేక జాబ్ మేళా

ఏలూరు,మేజర్ న్యూస్: జిల్లా కలెక్టర్ ,డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్ కె.వె ట్రిసెల్వి వారి ఆదేశాల మేరకు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ (సీడాప్) ,ఏ.పి.ఎస్.ఎస్.డి.సి. ,జిల్లా ఉపాధి శాఖలు సంయుక్తంగా విభిన్న ప్రతిభావంతుల కొరకు వివిధ ప్రయివేటు, కార్పొరేట్ రంగాలలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించుటలో భాగంగా ఈనెల 29వ తేదీ బుధవారం స్థానిక (యూత్ ట్రైనింగ్ సెంటర్ ),పెద్ద రైల్వే స్టేషన్ ఎదురుగా, అల్లూరి సీతారామరాజు స్టేడియం వెనుక, ఏలూరు నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు డిఆర్ డిఏ పిడి డా.ఆర్.విజయరాజు తెలిపారు. ఆసక్తి వున్న విభిన్న ప్రతిభావంతులు ఈ కార్యక్రమానికి హాజరై వారి అర్హతను బట్టి వారికి ఆసక్తి వున్న సంస్థ నందు ఉద్యోగ, ఉపాధి పొందగలరన్నారు. ఈ జాబ్ మేళాలో బిగ్ బాస్కెట్, రిలయిన్స్, కళానికేతన్, ఎంసిసి,సి-2, ఈ - వింధ్య, అమోజన్ కంపె ల ప్రతినిధులు పాల్గొంటరని, అలాగే సుమారు 200 మంది నిరుద్యోగ యువతీ యువ కులకు ఉద్యోగ అవకాశలు కల్పించడం జరుగుతుందన్నారు. ఈ జాబ్ మేళాకు పదవ తరగతి, ఇంటర్, ఐ.టి.ఐ, డిగ్రీ, పి.జి వంటి విద్యార్హతలు ఉండి 19-30 సం.లు వయసు గల వారు అర్హులని తెలియజేశారు. ఇతర వివరాలకు 9281097229, 9493482414, 8978524022, 9440042901ను. ఈ జాబ్ మేళాకు హాజరు అయ్యే అభ్యర్థులు తమ బయడేటా,సర్టిఫికెట్స్ నకళ్ళతో హాజరు కావాలని విజయరాజు తెలియజేసారు.


# అభయ మహిళా రక్షక దళం గస్తీ చర్యలు





**ఏలూరు,మేజర్ న్యూస్:** జిల్లా మహిళలు సురక్షితంగా ఉండటానికి అభయ మహిళా రక్షక దళం ముందడుగు వేస్తోంది. జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాల మేరకు, అభయ మహిళా రక్షక దళం సభ్యులు మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎం సుబ్బారావు మహిళా ఎస్సై కాంతిప్రియ పర్యవేక్షణలో జిల్లా వ్యాప్తంగా గస్తీలు నిర్వహించారు. మహిళల భద్రతను పటిష్టం చేస్తున్నారు. బాలికలు, మహిళలు, వృద్ధులు ఎదుర్కొనే ఏవైనా సమస్యలను 9550351100 నెంబరుకి వాట్సాప్ చేయండి. అభయ రక్షక దళం సభ్యులు సైబర్ నేరాలు, సోషల్ మీడియా ముప్పులు, బాల్య వివాహాలు వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.అత్యవసర సమయంలో డయల్ 112 చేయండి 10 నిమిషాల వ్యవధిలో పోలీసు వారు బాధితులకు సహాయ సహకారాలు అందిస్తారని, బాల్య వివాహాల నిరోధం కోసం 1098. సైబర్ నేరాల ఫిర్యాదుకు 1930 అభయ వాహనం ద్వారా ప్రతి ఒక్కరు కి అవగాహన,అభయ వాహనం ద్వారా బస్టాండ్లు రైల్వే స్టేషన్లు హైస్కూలు కాలేజీలు, రద్దీ ప్రదేశాలలో గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో ప్రజలను కలుస్తూ, వారికి అవసరమైన సమాచారాన్ని అందిస్తున్నారు.

## నూజివీడులో ఘనంగా 'బిస్' ఫెస్టివల్



**నూజివీడు, మేజర్ న్యూస్:** స్థానిక బెతెస్దా ఇంటిగ్రేటెడ్ స్కూల్‌లో బిస్ ఫెస్టివల్ ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల సృజనాత్మక ప్రతిభ ప్రధాన ఆకర్షణగా నిలిచింది. విద్యార్థుల మంత్రముగ్ధం చేసే సృజనాత్మక నృత్యాలు, సంగీతం, స్కిట్ ప్రదర్శనలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయ. అగిరిపల్లి ఎన్ డి ఆర్ ప్ పోలీసులు ప్రత్యేక ప్రదర్శనలు నిర్వహించారు.

తెలుగు ఇండియన్ ఐడల్ సీజన్ 3 విజేత నసీరుద్దీన్, రన్నర్ శ్రీ కీర్తి తమ గాత్రంతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. వారి ప్రదర్శనలు బిస్ ఫెస్టివల్‌కు మరింత అందాన్ని తెచ్చాయి. ఈ వేడుకలో కరస్పాండెంట్ బండి శ్యామ్,డైరెక్టర్ మెలొడీ బండి, డైరెక్టర్,అగిరిపల్లి బ్రాంచ్డైరెక్టర్ హదస్సా బండి తదితరులు పాల్గొన్నారు.

## నేడే ఏలూరులో దివ్యాంగుల కోసం జాబ్ మేళా

**ఆగిరిపల్లి,మేజర్ న్యూస్:** ఏలూరులో ఈనెల 29వ తేదీ బుధవా రం ఉదయం 10 గంటలకు దివ్యాంగులకు జాబ్ మేళా నిర్వహి స్తున్నట్లు ఇంచార్జి ఎంపీడీఓ ఆనంద్ తెలిపారు.

ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ పదవ తరగతి ఇంటర్మీడియట్ చదివిన అందరికీ వర్తిస్తుందని, ఈ జాబ్ మేళా ఏలూరులో వై టి సి ప్రాంగణంలో నిర్వహిస్తున్నారని వివరించారు.పదో తరగతి, ఇంటర్మీడియట్ చదివిన వారందరికి వర్తిస్తుందని అన్నారు. అర్హులైన వారందరూ జాబ్ మేళాను ఉపయోగిం చుకోవాలని కోరారు.

## నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ రత్నారావు ప్రమాణ స్వీకారం



**కలిదిండి,మేజర్ న్యూస్,** ఈరోజు విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రం నందు నాయి బ్రాహ్మణ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా కైకలూరు నియోజకవర్గా నికి చెందిన లంక రత్నారావు ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. రత్నారావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం నాకు ఇచ్చిన బాధ్యతలను సక్రమంగా నెరవేరుస్తానని అలాగే పేదల సంక్షేమానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి పెద్దలు విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని, టిటిడి బోర్డు సభ్యులు వైద్యం శాంతరావు, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్, పామూరు శాసనసభ్యులు వరల కుమార్ రాజా, తదితరులు పాల్గొన్నారు.

## నేడు వినికిడి సమస్యతో పెన్షన్ పొందుతున్న వారు తణుకులో హాజరు కావాలి

**ఇరగవరం,మేజర్ న్యూస్ :** ఇప్పటివరకు వినికిడి సమస్యతో పెన్షన్ పొందుతున్న 49 మందిని పరిశీలన నిమిత్తం ఆరోగ్య పరీక్షలు సదరం క్యాంపు ఏర్పాటు చేసినట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఏ.శ్రీనివాస్ చేప్పారు.

ఇరగవరం మండలంలో అర్జునుడిపాలెం నుండి 6,ఏలేటిపాడు నుండి 12,గోటేరు 8,ఐనపర్రు 5,ఇరగవరం 16,కాకిలేరు 2 మొత్తం 49 మంది హాజరుకానున్నట్లు చెప్పారు. లబ్ధిదారులు అందరు సంబంధిత పత్రములతో తణుకు ప్రభుత్వ ఆసుపత్రిలో హాజరుకావాలని కోరారు.

# తొలగించిన వివోఏలను విధుల్లోకి తీసుకోవాలి

## – కలెక్టరేట్ వద్ద రిలే నిరాహార దీక్ష




**ఏలూరు,మేజర్ న్యూస్:** జిల్లాలో అక్రమంగా తొలగించిన వివోఏ లను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ ఏపీ వెలుగు వివోఏ (యానిమేటర్స్) ఉద్యోగుల సంఘం (సిఐటియు) ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ వద్ద రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు. అన్యాయంగా తొలగించిన వివోఏ లను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని,8 నెలల వేతన బకాయిలు తక్షణమే చెల్లించాలని, వివోఏలకు గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని పెద్దపెట్టున నినదించారు. యూనియన్ జిల్లా అధ్యక్షులు నాగలక్ష్మి అధ్యక్షతన జరిగిన ధర్నాలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్.లింగరాజు, ప్రధాన కార్యదర్శి డివిన్ వీడి ప్రసాద్, యూనియన్ జిల్లా కార్యదర్శి షేక్ సుభాషిణి మాట్లాడుతూ నూతన ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎప్పటి నుండో విధులు నిర్వర్తిస్తున్న వివోఏలను రాజకీయ వేధింపులకు గురి చేస్తూ,అక్రమంగా తొలగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మా ప్రభుత్వంలో మా ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తామంటూ స్వయంగా అధికార పార్టీ నాయకులే అక్రమంగా వివోఏలను తొలగిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తొలగించిన వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.నాయకులే నేరుగా వెళ్లి తెల్ల కాగితాలపై సంతకాలు చేయించి, గ్రూపుల ఆమోదం తీసుకోకుండా, గ్రామ సంఘం సమావేశాలు ఏర్పాటు చేయకుండా వివో ఏ లను తొలగించడం దుర్మార్గమన్నారు. అనేక చోట్ల వివోఏలను విదుల్లోకి తీసుకోవాలని కోర్టు లు ఉత్తర్వులు ఇచ్చినా అధికారులు వాటిని ఉల్లంఘిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వివోఏలకు కనీస వేతనం 26వేలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు కే.విజయలక్ష్మి పాల్గొని మద్దతు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు ఎం.ఆమని, మరియమ్మ, బి.ఆదిలక్ష్మి,ఎం ఇందిర, డి.కుమారి, టి.విమల,ఏ రాజ్యలక్ష్మి,రాధా రాణి, నాగ దుర్గాదేవి, సిహెచ్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌లకు ,ఎంపీటీసీలకు,కార్యదర్శులకు, సచివాలయ సిబ్బందికి శిక్షణ



**కుక్కునూర్,మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచులకు ఎంపీటీసీలకు పంచాయతీ కార్యదర్శులకు సచివాలయ సిబ్బందికి 20 25-26 వార్షిక ప్రణాళికకు సంబంధించి జెపిడిపి పై శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జంగారెడ్డిగూడెం డిఎల్‌డివో రమణరాజు మాట్లాడుతూ పేదరికం లేని మెరుగైన జీవన విధానం ఆరోగ్యవంతమైన గ్రామం పిల్లల స్నేహ పూర్వక గ్రామం నీటి సముదాయం కలిగిన గ్రామం పరిశుభ్రమైన హరిత గ్రామం స్వయం సమృద్ధితో మౌలిక సదుపాయాలు కలిగిన గ్రామ సామాజిక న్యాయం సామాజిక భద్రత కలిగిన గ్రామం సుపరిపాలన కలిగిన గ్రామ ం మహిళలు స్నేహపూర్వకమైన గ్రామం 9 అంశాలు సాధించడానికి 25- 26 సంవత్సరానికి ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నరసింహారావు ఏ ఈ వీరస్వామి ఎంపీపీ గీతా వాణి జడ్పిటిసి నాగేశ్వరరావు ఎంపీటీసీలు రామచంద్రరావు సూరిబాబు ఎంఆర్‌సి రమేష్ సర్పంచులు ఎంపీటీసీలు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## గోసంరక్షణ,శాశ్వత అన్నదాన ట్రస్ట్‌లకు రూ.3లక్షల విరాళాలు



**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:** పవిత్ర పుణ్యక్షేత్రమైన చిన్న వెంకన్న ఆలయానికి ఏలూరు నగరానికి చెందిన పి రవీంద్ర మంగళవారం ఉదయం ఆలయ ఆఫీసు వద్ద గో సంరక్షణ ట్రస్ట్‌కు 1లక్ష 116 రూపాయలు, శాశ్వత అన్నదాన ట్రస్ట్‌కు 2లక్షల116 రూపాయలు విరాళాలను రవీంద్ర,ప్రియ పేర్లున ఆలయ సిబ్బందికి అందజేశారు. దేవాలయ సూపరింటెండెంట్ హైగ్రీవచారి దాతకు పథకాల పత్రాలను స్వామివారి ప్రసాదాలను అందించి ప్రత్యేక దర్శన ఏర్పాట్లను చేసి అభినందనలు తెలిపారు.

# పదోన్నతులు,కారుణ్య నియామకాలు అందజేసిన జెడ్పి చైర్ పర్సన్



**ఏలూరు,మేజర్‌న్యూస్:** జిల్లా పరిషత్ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి అర్హత ప్రతీ ఒక్కరికీ పదోన్నతులు, కారుణ్య నియామకాలు చేసానని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ అన్నారు. స్థానిక జెడ్పి చైర్ పర్సన్ క్యాంపు కార్యాలయంలో పదోన్నతులు పొందిన సిబ్బందికి ఉత్తరువులను జెడ్పి చైర్ పర్సన్ అందజేశారు. ఈ సందర్భంగా ఘంటా పద్మశ్రీ మ్నాట్లాడుతూ తానూ 2023, జూన్, 8వ తేదీన జెడ్పి చైర్ పర్సన్ గా బాధ్యతలు స్వీకరించానని, ఆనతి నుండి నేటి వరకు వివిధ కేడర్లలో 61 మందికి పదోన్నతులు కల్పించామని,55 మందికి కారుణ్య నియామకాలు అందించామన్నారు. కారుణ్య నియామకం ద్వారా 55 మందిని నియమించడం రాష్ట్ర చరిత్రలోనే ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రథమ స్థానంలో ఉందని,అకస్మాత్తుగా ఉద్యోగులు మరణించడం వలన వారి కుటుంబాలు,కోవిడ్ సమయంలో మరణించడం వలన వారి కుటుంబాలు చిన్నబిన్నమై అనేక ఇబ్బందులు పడుతున్న సమయంలో ప్రభుత్వం వారి ఉత్తర్వుల ప్రకారం వారసులకు ఉపాది కల్పించడం జరిగిందన్నారు. పదవి భాధ్యతలు చేపట్టిన వెంటనే ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న రికార్డు అసిస్టెంట్,ల్యాబ్,లైబ్రరీ అసిస్టెంట్ పదోన్నతులు కల్పించామని, అంతేకాకుండా మరణించిన ఉద్యోగుల పిల్లలకు కారుణ్య నియామకం ద్వారా ఎప్పటికప్పుడు భర్తిచేయడం కొరకు చర్యలు చేపడుతున్నామన్నారు.

పై పేర్కొన్న అన్ని కెడర్ల వారీగా ఖాళీలు ఏర్పడిన వెంటనే పదోన్నతులలో ఎటువంటి విమర్శలకు తావు లేకుండా కల్పించామని, ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న పదోన్నతుల ను భర్తిచేయడం ద్వారా పదోన్నతి పొందినవారు మరింత ఉత్సాహంతో తమ విధులు నిర్వర్తించ గలుగుతారని భావిస్తున్నామన్నారు.

## పొలం పిలుస్తోంది సేవలను వినియోగించుకోవాలి



**భీమడోలు,మేజర్‌న్యూస్:** వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పొలం పిలుస్తోంది కార్యక్రమ సేవలను వినియోగించుకోవాలని భీమడోలు వ్యవసాయ అధికారి ఉషారాణి కోరారు. పాతూరు గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని వ్యవసాయ అధికారి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతంలో సాగుతున్న వరి వ్యవసాయ క్షేత్రాలను పరిశీలించారు. వ్యవసాయ శాఖ అందజేస్తున్న సాయిల్ హెల్త్ కార్డుల సేవలను వినియోగించుకోవాలన్నారు. ఈ క్రమంలో మండల వ్యాప్తంగా మంజూరైన 304 సాయిల్ హెల్త్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. దీని ఆధారంగా ఎరువులను వాడితే రైతుపై ఆర్థిక భారం తగ్గుతుందన్నారు. పంట నమోదు కార్యక్రమాన్ని ఫిబ్రవరి 15వ తేదీ లోగా పూర్తి చేసుకోవాలని తెలిపారు. ఇ కెవైసి నమోదులో భాగంగా తాజాగా ముఖ ఆధారిత గుర్తింపుకు ప్రభుత్వం అనుమతించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూరప్ప గూడెం గ్రామ సచివాలయ వ్యవసాయ సహాయకురాలు డి.షైలు భాను , అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## మానవత ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు



**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్ :** కొమ్ముగూడెం గ్రామంలో పంచాయతీ భవనం నందు రాజరాజేశ్వరి నిడదవోలు వారిచే ఉచిత కంటి పరీక్ష వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ మెడికల్ శిబిరం నందు 100 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 50 మందికి ఉచితంగా కళ్ళజోళ్ళు, 10 మందిని ఆపరేషన్ నిమిత్తం నిడదవోలు ఆస్పత్రికి తరలించడం జరిగింది. అరిశెట్టి రామ శిరీష సహకారంతో నిర్వచించిన ఈ శిబిరంలో ఆదర్శ రైతు గారపాటి వైకుంఠం కి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మానవతా అధ్యక్షులు పచ్చ వేంకటేశ్వర రావు, సెక్రటరీ యర్రా ఆంజనేయస్వామి, ట్రెజర్ యెగ్గిన శరత్ బాబు, చేకూరి బంగార్రాజు, జినపనేని రాజేంద్ర కుమార్, వెంకటాచలం, బురిడీ సతీష్ , మిరియాల కిషోర్ కుమార్, సమయమంతుల కాశీ, నల్లూరు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పేదలకు ఇళ్ళ స్థలాలిస్తామన్న ప్రభుత్వ హామీ నెరవేర్చాలి

### – సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** పేదలకు పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్లు ఇళ్ళ స్థలాలు ఇస్తామన్న రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ తక్షణమే అమలు చేయాలని సీపీఐ పశ్చిమ గోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు డిమాండ్ చేశారు. మంగళవారం సీపీఐ, ఏపీ మహిళా సమాఖ్య తాడేపల్లిగూడెం పట్టణ శాఖల ఆధ్వర్యంలో తాడేపల్లిగూడెం పట్టణం కడకట్ల 28 వవార్డులో ఇళ్ళస్థలాలు అర్జీలు పూర్తిచేశారు. ఈసందర్భంగా భీమారావు మాట్లాడుతూ పేదలు స్వంత గృహాలు లేక అద్దె ఇళ్ళకు నెలకు ఐదు, ఆరు వేల రూపాయలు అద్దెలు చెల్లించలేక తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారన్నారు. తక్షణమే పేదలకు ఇళ్ళ స్థలాలు ఇచ్చి ఆదుకోవాలని భీమారావు కోరారు. సీపీఐ తాడేపల్లిగూడెం పట్టణ కార్యదర్శి మండల నాగేశ్వరావు, ఏపీ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి సికిలే పుష్పకుమారి,పట్టణ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు వడ్డాది మేరీ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు తయారుచేసి అమలు చేయాలి




భీమడోలు,మేజర్‌న్యూస్‌: గ్రామాల అభివృద్ధికి స్థానిక పరిస్థితులకు అనుగుణంగా పటిష్టమైన గ్రామాభివృద్ధి ప్రణాళిక తయారుచేసి అమలు చేయటం ముఖ్యమని భీమడోలు పరిషత్‌ అభివృద్ధి అధికారి పద్మావతి దేవి కోరారు. గ్రామాభివృద్ధి ప్రణాళిక తయారీపై భీమడోలు మండల పరిషత్‌ సమావేశ మందిరంలో మంగళవారం ఒకరోజు పాటు శిక్షణ,అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. రిసోర్స్‌ అనగా మండల పరిషత్‌ అభివృద్ధి అధికారితో పాటు, సహాయ రిసోర్స్‌ అధికారిగా ఇన్చార్జి పంచాయతీ విస్తరణ అధికారి వెంకటరావు వ్యవహరించగా,రిసోర్స్‌ పర్సన్‌గా అంబరపేట పంచాయతీ కార్యదర్శి వెంకట్రావు తో పాటు, సూరప్పగూడెం గ్రామపంచాయతీ కార్యదర్శి టి.ముత్తయ్య పాల్గొన్నారు. కార్యక్రమానికి సర్పంచులు, ఎంపిటిసిలు, గ్రామపంచాయతీ సచివాలయ కార్యదర్శులు, మండల స్థాయి అధికారులు, కంప్యూటర్‌ ఆపరేటర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా రిసోర్స్‌ పర్సన్‌గా వ్యవహరించిన మండల పరిషత్‌ అభివృద్ధి అధికారి పద్మావతి దేవి మాట్లాడుతూ, గ్రామపంచాయతీలు ఆదాయ వనరులను పెంచుకోవాలని సూచించారు. అవకాశం మేరకు ఖాళీగా ఉన్న గ్రామపంచాయతీ స్థలాలను మూడు సంవత్సరాల కాల వ్యవధితో అద్దెకు ఇచ్చి అదనపు ఆదాయ వనరుగా మార్చుకోవచ్చు నని సూచించారు. చెత్తను పర్యావరణానికి చేటు కలిగించే విధంగా, నిర్లక్ష్యంగా పారవేసే వారిపై చర్యలు తీసుకునే అవకాశం గ్రామపంచాయతీకి ఉందని, ఇటువంటి స్థలాలను గుర్తించి దాతల సహకారంతో అభివృద్ధి చేసి అక్కడ మినీ పార్కుల సలహాలు అభివృద్ధి చేయవచ్చునని అన్నారు. ఆ ప్రాంతంలో మొక్కలు నాటి ఆదాయ వనరుగా అభివృద్ధి చేయవచ్చునన్నారు.ఉపాధి హామీ నిధులతో మురుగ నీటిపారుదల వ్యవస్థ క్రమబద్ధీకరణ కార్యక్రమాన్ని ఉన్నామని,ఇది పంచాయతీల పరిధిలో ఆక్రమణల నియంత్రణకు ద్వారపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో భీమడోలు జడ్పిటిసి సభ్యులు తుమ్మగుంట భవాని రంగా, మండల పరిషత్‌ అధ్యక్షులుకె.రామయ్య(ఆదాం) పాల్గొన్నారు.

# డివైడర్‌ను ఢీ కొట్టిన కారు : తృటిలో తప్పిన ప్రమాదం




ద్వారకాతిరుమల,మేజర్‌ న్యూస్‌: స్థానిక వైష్ణవి ఫంక్షన్‌ హాల్‌ వద్ద డివైడర్‌ను కారు ఢీ కొట్టి ంది. స్థానికుల తెలిపిన వివ రాలు ప్రకారం తిమ్మాపురం గ్రామంలో స్థానికులతో గొడ వపడి కారును వేగంగా నడుపుతూ వస్తున్న క్రమంలో మలుపు తిప్పుతూ డివైడర్‌ ను ఢీకొట్టారు. కారు ముందు భాగం నజ్జు కాగా ప్రయాణికులకు ఏ విధమైన ప్రమాదం కాకపోవటంతో ఊపిరి పీల్చుకున్నారు.

# 3వ తేదీ వరకు భీమడోలు రైల్వే గేటు మూసివేత




భీమడోలు,మేజర్‌ న్యూస్‌: భీమడోలు-పూళ్ళ రైల్వే స్టేషన్ల మధ్య గల 361 నెంబరు భీమడోలు రైల్వే గేటును రైల్వే ట్రాక్‌ అత్యవసర మరమ్మతు పురస్కరించుకొని మూసి వేసే కార్యక్రమాన్ని ఫిబ్రవరి 3వ తేదీ వరకు కొనసాగించనున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. జాతీయ రహదారిని భీమడోలు గ్రామానికి అనుసంధానం చేసే రోడ్లు, భవనాలు శాఖ కు చెందిన రోడ్డుపై భీమడోలు రైల్వే గేట్‌ ఉంది. ట్రాక్‌ అత్యవసర మరమతుల నిమిత్తం ఈనెల 20వ తేదీ నుంచి 30వ తేదీ వరకు గేటును మూసివేస్తున్నట్టు అధికారులు తొలుత తెలిపారు. వివిధ కారణాలవల్ల మరమత్తు కార్యక్రమం ఈనెల 22వ తేదీన ప్రారంభమైంది. ఈ నేపథ్యంలో అనుకున్న సమయానికి ట్రాక్‌ మరమ్మతులు పూర్తికాని కారణంగా రైల్వే గేట్‌ మూసివేత కార్యక్రమాన్ని ఫిబ్రవరి మూడో తేదీ సాయంత్రం ఐదు గంటల వరకు కొనసాగిస్తున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు.

# బాలల ఆరోగ్యంపై దృష్టి పెట్టాలి



కుక్కునూర్,మేజర్‌ న్యూస్‌ : మండల పరిధిలోని 15 గ్రామపంచాయతీలో గల అంగన్వాడి టీచర్లకు మంగళ వారం స్థానిక సచివాలయంలో పిల్ల లకు గ్రోత్‌ మానిటరింగ్‌ పై మీటి ంగు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిడిపిఓ లక్ష్మీ కుమారి మాట్లాడుతూ పిల్లలు వారి బరువు ఎత్తు ఆరోగ్యం మొదలైన విషయా లపై టీచర్లందరూ ప్రత్యేక దృష్టి ఏర్పాటు చేసుకోవాలని పిల్లలకు బాలింతలకు ఇచ్చే కోడిగుడ్డు బాలా మృతం చిక్కీలు పాలు ఇలా అంగ నవాడిలో ఇచ్చే పౌష్టిక ఆహారాన్ని ప్రతిరోజు పిల్లలతో పాటు గర్భిణీలు కూడా మంచిగా తీసుకునే విధంగా వారిని ప్రోత్సహించాలని ఎవరైనా బరువు తక్కువ పిల్లలు లేదా రక్తహీనత గర్భిణీలు ఉన్నట్లయితే వారిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని వారన్నారు, ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## డా. కేకేఆర్‌ పుట్టినరోజు సందర్భంగా పేదలకు అన్నదానం,వస్త్ర దానం



ఆగిరిపల్లి,మేజర్‌ న్యూస్‌: మండల పరిధి చొప్పరమట్ల గ్రామ శివారులో గల డా॥కేకేఆర్‌ హ్యాపీ వ్యాలీ స్కూల్‌ అధినేత కొనరాజు కోటేశ్వరరావు(కేకేఆర్‌) పుట్టినరోజు సందర్భంగా మంగళవారం గ్రామంలో పేదలకు అన్నదానం,వస్త్ర దానం ఘనంగా నిర్వహించారు.

ఈ ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్‌ కూరాకుల ఊర్మిళ దేవి మాట్లాడుతూ ప్రతి వ్యక్తికి ఆర్థిక తోడ్పాటు అందిస్తూ, పేద విద్యార్థులకు అత్యున్నత స్థాయి విద్యను ఉచితంగా అందిస్తూ, విద్యాదాతగా వెలుగొందుతున్న కేకేఆర్‌ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు నిండు నూరేళ్ల చే యించుకోవాలని కోరుతూ , జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో హ్యాపీ వ్యాలీ స్కూల్‌ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# హై స్కూల్‌ను తనిఖీ చేసిన కమిషనర్‌



నర్సాపురం, మేజర్‌ న్యూస్‌ : మున్సిపల్‌ కమీషనర్‌ యం అంజ య్య టైలర్‌ పేట మున్సిపల్‌ హై స్కూ ల్‌ను అకస్మాత్తుగా తనిఖీ చేశారు. మంగ ళవారం జరిగిన ఈ కార్యక్రమం సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ పేద బాల బాలికలు పేదరికం కారణంగా పాఠశాలకు వెళ్లడం మానివేయకూడదనే ఉద్దేశంతో,రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకము అమలు చేయడం వల్ల విద్యార్థినీ విద్యార్థులకు ఉచితంగా భోజనం పెడుతున్నారు అన్నారన్నారు.బాలబాలికలను ఆకలి బాధ నుంచి దూరం చేయడం, పాఠశాలలో చేరేవారి సంఖ్యను, హాజరు అయ్యేవారి సంఖ్యను పెంచడం, పిల్లల్లో సామాజిక సమ భావన పెంపొందించడం, పౌష్టికాహార లోపాన్ని తగ్గించడం, ఈ పథకం ముఖ్య లక్ష్యాలు అన్నారు. పాఠశాలల అభివృద్ధి ఈ పథకం విజయానికి చక్కని తార్కాణం అన్నారు. స్కూళ్లలో ఎక్కడ పారిశు ద్ధ్య లోపాలు రాకుండా చూసుకోవాలని అన్నారు. అనంతరం స్కూల్‌ సిబ్బంది హాజరు పట్టి తనిఖీ చేశారు. ఆయన వెంట పలువురు మున్సిపల్‌ ఉద్యోగులు ఉన్నారు.

# పశువులకు అందాల పోటీలు అభినందనీయం



భీమడోలు,మేజర్‌ న్యూస్‌: పాడి రైతులను ప్రోత్సహించేందుకు, ఆదుకునేందుకు పశుసంవర్ధక శాఖ అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్ర మాలకు తోడు, పశువులకు గుర్తింపు తెచ్చేందుకు అందాల పోటీలను నిర్వహించటం అభినందనీయమని,పూళ్ళ గ్రామ సర్పంచ్‌ దాయం సుజాత, మాజీ ఉపసర్పంచ్‌ పెద్దిరెడ్డి వెంకన్న అన్నారు. పశుసంవర్ధక శాఖ, జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో పూళ్ళ పశు వైద్యులు డాక్టర్‌ మున్నంగి హరికృష్ణ ఆధ్వర్యంలో పశువుల గర్భకోశ వ్యాధులకు చికిత్స శిబిరం, లేగ దూడలకు అందాల పోటీలను పూళ్ళ గ్రామపంచాయతీ పరిధిలోని ఎం ఎం పురం ఆవాస ప్రాంతంలో సోమవారం నిర్వహించారు.

ఈ సందర్భంగా భీమడోలు పశువైద్యశాలకు చెందిన సహాయ సంచాలకులు డాక్టర్‌ ఇక్కుర్తి సాయి రమేష్‌, పూళ్ళ పశు వైద్యులు డాక్టర్‌ హరికృష్ణ ఆధ్వర్యంలో పశువుల చికిత్స శిబిరాన్ని నిర్వహించారు. శిబిరాన్ని గ్రామ సర్పంచ్‌ ప్రారంభించారు. పశుసంవర్ధక శాఖ తరపున పాడి రైతులకు పశువుల మందులు , ఇతరాలను పంపిణీ చేశారు. అనంతరం నిర్వహించిన లేగ దూడల అందాల పోటీలకు పరిశీలకులు, ముఖ్యఅతిథిగా జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ,పెంటపాడు సిఈఓ. డాక్టర్‌ జేసుదాసు హాజరయ్యారు. పోటీలకు ఒకటి నుంచి నాలుగు నెలల వయసు గల 54 దూడలు హాజరయ్యాయి. శరీర సౌష్టవం, జాతీయ లక్షణాలు ఆధారంగా ఉత్తమ దూడలను ఎంపిక చేశారు. దీనిలో భాగంగా ప్రథమ బహుమతిని గురజాల ఆంజనేయులు, ద్వితీయ బహుమతిని కె.సెల్వరాజు, తృతీయ బహుమతిని రేగడపల్లి మల్లేశ్వరరావులకు చెందిన దూడలు గెలుచుకున్నాయి. నిర్వాహకులు వీటికి ప్రోత్సాహక బహుమ తులు అందజేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు వడ్డి సత్తులు , గోపాల మిత్రలు పాల్గొన్నారు.

# టిడిపి పట్టభద్రుల అభ్యర్థి రాజశేఖర్‌ను మంచి మెజార్టీతో గెలిపించాలి





ఏలూరు, మేజర్ న్యూస్: త్వరలో జరగనున్న ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఏలూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం సాయంత్రం సన్నాహక సమావేశం జరిగింది.త్వరలో జరగనున్న ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ గెలుపునకు అందరూ సమిష్టి కృషిచేసి, ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి అత్యధిక మెజార్టీ వచ్చేలా చూడాలని ఎమ్మెల్యే బడేటి చంటి పార్టీ శ్రేణులకు సూచించారు. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు త్వరలో జరగనున్న నేపథ్యంలో ఏలూరు పవర్‌పేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బూత్ లెవెల్ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, ఎమ్మెల్సీ, ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు వేపాడ చిరంజీవి, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్డీఏ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ గతంలో జరిగిన బూత్ కమిటీల సభ్యుల సమావేశంలో తానిచ్చిన పిలుపునకు స్పందించి, ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గంలో అత్యధికంగా 12వేల 644 పట్టభద్రుల ఓట్ల నమోదుకు కృషిచేసిన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఇదేస్ఫూర్తితో ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గం నుండే అత్యధిక మెజార్టీని అందించేందుకు కృషిచేయాలని కూటమి నాయకులు, కార్యకర్తలకు ఆయన దిశానిర్దేశం చేశారు. ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి మాట్లాడుతూ అతనే ఒకసైన్యంలా పనిచేసిన ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పార్టీ నాయకులు, కార్యకర్తల్లో స్ఫూర్తిని నింపారని ప్రశంసించారు. ఈక్రమంలో పట్టభద్రుల ఓటర్ల నమోదులో ఉభయగోదావరి జిల్లాల్లో ఏలూరు అసెంబ్లీ 6వస్థానంలో, ఏలూరు జిల్లాలో ప్రథమస్థానంలో నిలిచిందని నాయకులు, కార్యకర్తల హర్షధ్వానాల మధ్య ప్రకటించారు.ఆర్టీసి విజయవాడ జోన్ - 2 చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయావకాశాలను మరింత మెరుగుపర్చేందుకు కమిటీల సభ్యులు సమిష్టి కృషిచేయాలని సూచించారు.

టిడిపి జిల్లా అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్డీఏ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ మాట్లాడుతూ ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గంలో ఎమ్మెల్యే బడేటి చంటి రూపంలో బలమైన నాయకత్వం లభించిందని ప్రశంసించారు. రాష్ట్రమంత్రి, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సైతం బడేటి చంటి నాయకత్వంపై ఆయనకున్న నమ్మకాన్ని తనవద్ద ప్రస్తావించిన సందర్భాన్ని రాజశేఖర్ గుర్తుచేశారు. రానున్న ఎన్నికల్లో తన గెలుపునకు పూర్తిసహకారం అందించాలని కోరారు. ఈ సమావేశంలో వివిధ హోదాల్లో ఉన్న జనసేన, తెలుగుదేశం, బీజేపీ పార్టీల నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, జనసైనికులు పాల్గొన్నారు.

# జనసేనలోకి వైసీపీ నాయకులు, కార్యకర్తల చేరికలు




**ఏలూరు,మేజర్‌న్యూస్:** ఏలూరు నియోజకవర్గంలోని 25వ డివిజన్ గవరవరంకీ చెందిన సుమారు 50 మంది వైసీపీ నాయకులు, కార్యకర్తలు రాష్ట్ర చేనేత వికాస విభాగ కార్యదర్శి దోనేపూడి లోవరాజు ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరారు. వీరికి ఆర్టీసీ జోనల్ చైర్మన్, ఏలూరు జనసేన ఇంచార్జ్ రెడ్డి అప్పల నాయుడు పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ సిద్ధాంతాలు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆశయాలు నచ్చి సుమారు 50 మంది గవరవరం కీ చెందిన కార్యకర్తలు వైసీపీనీ వీడి పార్టీలోకి చేరడం జరిగిందన్నారు. మా నాయకులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీ రాజ్ శాఖ మంత్రిగా పవన్ కళ్యాణ్ చేస్తున్న అభివృద్ధి పనులను చూసి జనసేన పార్టీలో చేరుతున్న వారిని మనస్ఫూర్తిగా పార్టీలోకి ఆహ్వానిస్తున్నట్లు ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి ఓబిలిశెట్టి శ్రావణ్ కుమార్ గుప్తా, నగర అధ్యక్షులు నగిరెడ్డి కాశీ నరేష్, కార్యదర్శి ఎట్రించి ధర్మేంద్ర, మీడియా ఇంచార్జ్ జనసేన రవి, నాయకులు ఇద్దుం చిరంజీవి, షేక్ ఫరీద్ ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కలను నెరవేర్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**- ఎమ్మెల్యే బడేటి రాధా కృష్ణయ్య (చంటి)**



**ఏలూరు,మేజర్ న్యూస్:** పేదల సొంతింటి కలను నెరవేర్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే బడేటి చంటి స్పష్టం చేశారు.మంగళవారం కూడా ఏలూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వినతులందించేందుకు వచ్చిన వారితో కిక్కిరిసింది. తనను కలిసేందుకు వచ్చిన ప్రతిఒక్కర్నీ ఎమ్మెల్యే బడేటి చంటి ఆత్మీయంగా పలకరించారు. ప్రధానంగా మహిళలు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఆయా సమస్యలను పరిష్కరించాలని కోరారు. వారి సమస్యలను క్షుణ్ణంగా తెలుసుకున్న ఎమ్మెల్యే అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. అధైర్యపడొద్దని భరోసా కల్పించారు. ఆయా సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ జగనన్న కాలనీల పేరుతో గత వైసిపి ప్రభుత్వం కొండంత ఆశతో ఉన్న మహిళల్ని తీవ్రంగా మోసం చేసిందని మండిపడ్డారు. వైసిపి ప్రజాప్రతినిధుల అసమర్థత వల్ల చాలా ప్రాంతాల్లో ఆ కాలనీలు గృహనిర్మాణాలకు నోచుకోకుండా మధ్యలోనే అర్ధాంతరంగా నిలిచిపోయాయని అన్నారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిష్పక్షపాతంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని, దీనిలో భాగంగానే రానున్న రోజుల్లో పేదల సొంతింటి కలను సాకారం చేసే దిశగా అడుగులు వేయనున్నట్లు ఎమ్మెల్యే బడేటి చంటి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చల్లా సత్య వరప్రసాద్, బెల్లపు కొండ కిషోర్ నగర పార్టీ అధ్యక్షులు పెద్దిబోయిన శివప్రసాద్, కో ఆప్షన్ సభ్యులు చోడే వెంకటరత్నం, ఆర్నేపల్లి తిరుపతి, వందనాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కమలాపురంలో ఏడుగురు పేకాటరాయుళ్ల అరెస్టు



**చింతలపూడి, మేజర్‌న్యూస్ :** జంగారెడ్డిగూడెం డిఎస్పి యు రవిచంద్ర ఆదేశాలపై చింతలపూడి ఇన్స్పెక్టర్ రవీందర్,ఎస్సై కుటుంబరావులకు రాబడిన సమాచారంపై సిబ్బందితో దాడి చేసి పేకాటరాయుళ్లను అరెస్టు చేశారు. కమలాపురం గ్రామంలో పేకాట స్థావరంపై దాడులు నిర్వహించి పేకాట ఆడుతుండగా ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి మూడు మోటార్ సైకిళ్లు,22,550 నగదు స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లుగా ఇన్స్పెక్టర్ రవీందర్ నాయక్ తెలిపారు.

## ఉద్యోగం ఇప్పిస్తానని మోసగించిన వ్యక్తి అరెస్టు

**ద్వారక తిరుమల,మేజర్ న్యూస్:** మండలంలోని జి కొత్తపల్లి గ్రామానికి చెందిన బిరుదు గడ్డ బజారయ్య అనే వ్యక్తి రామన్నగూడెం గ్రామానికి చెందిన కుక్కల నాగమల్లేశ్వరరావు, పాల నాగార్జున అనే వారి నుండి ఉద్యోగం ఇప్పిస్తానని డబ్బు తీసుకొని మోసగించిన కేసులో పోలీసులు అరెస్టు చేశారు. 2023 వ సంవత్సరం ఆగస్టు నెలలో సివిల్ సప్లై డిపార్ట్మెంట్లో అటెండర్ ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి ఫేక్ అపాయింట్మెంట్ ఆర్డర్ ఇచ్చి ఒక్కొక్కరి దగ్గర నుంచి 2 లక్షల 50 వేల రూపాయలు తీసుకుని వారిని మోసగించినట్లు మంగళవారం ఉదయం స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఎస్సై సుధీర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. అనంతరం మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో బిరుదు గడ్డ బజారయ్యను అరెక్ట్ చేసి కోర్టుకు పంపగా కోర్టు 14 రోజులు జ్యుడీషియల్ రిమాండ్ విధించినట్లు ఎస్సై సుధీర్ తెలిపారు.

## భూసార పరీక్షలకనుగుణంగా ఎరువులు వాడాలి

**- జిల్లా వ్యవసాయశాఖ అధికారి ఎస్.కె హబీబ్**





**ముదినేపల్లి,మేజర్ న్యూస్ :** భూసార పరీక్షలకు అనుగుణంగా ఎరువులు వాడాలని జిల్లా వ్యవసాయశాఖ అధికారి ఎస్కే హబీబ్ రైతులకు సూచించారు. మండలంలోని బొమ్మినంపాడు , కొర్రగుంటపాలెం గ్రామాల్లో పొలం పిలుస్తోంది నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మినుము పంట వేసిన రైతులకు పల్లాకు తెగులు నివారణకు తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రాత్రిపూట చలి ఎక్కువ మంచు పడుతుండడం వల్ల బూడిద తెగులు వచ్చేందుకు అనుకూల పరిస్థితులున్నాయన్నారు జాతీయ ఆహార భద్రత మిషన్ ద్వారా మినుము వేసిన రైతులకు క్లస్టర్ కు 50 శాతం రాయితీతో మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ జి వెంకటమణి , ఎఒ బి వేణుమాధవ్ , సర్పంచులు దారం సుధ , పెరే రామకృష్ణ , ఎంపిటిసిలు , రైతులు పాల్గొన్నారు.

# నారాయణ, శ్రీ చైతన్యలకు తొత్తుగా మారిన కూటమి ప్రభుత్వం

## - పి.డి.ఎస్.యు ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నా




**ఏలూరు,మేజర్ న్యూస్:** పీ.డీ.ఎస్.యు ఆధ్వర్యంలో స్థానిక ఫైర్ స్టేషన్ సెంటర్ నుంచి కలెక్టరెట్ వరకు ర్యాలీ నిర్వహించి కలెక్టరేట్ ముందు ధర్నా చేయడం జరిగింది.ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షుడు కాకి నాని మాట్లాడుతూ రాష్ట్రంలో నారాయణ, శ్రీ చైతన్య కళాశాలలు విద్యార్థులపై ఫీజులు చెల్లించాలని తీవ్రమైన వేధింపులు గురిచేస్తూ, ర్యాంకుల కోసం విద్యార్థుల మధ్య తారతమ్యాలు సృష్టిస్తూ విద్యార్థుల మరణాలకు కారణమైన కార్పొరేట్ విద్యా సంస్థల యజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు. రాష్ట్రంలో పరీక్షలు దగ్గర వస్తున్న నేపథ్యంలో కార్పొరేట్ నారాయణ, చైతన్య,కళాశాలలో ఫీజులు చెల్లించాలని వేధింపులు గురిచేయడం వలన విజయవాడలో చైతన్య గోశాల క్యాంపస్, గోసలైట్, అనంతపురం నారాయణ కళాశాలలో ఫీజు చెల్లించలేదని గంటల తరబడి విద్యార్థిని తరగతి గది ముందు నిలబెట్టడంతో విద్యార్థి మనస్తాపానికి గురై అక్కడికక్కడే మూడో అంతస్తు నుండి దూకి ఆత్మహత్య చేసుకున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి స్పందించకపోవడం దుర్మార్గమని అన్నారు. గతంలో ఎన్నికల ముందు పవన్ కళ్యాణ్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో విద్యార్థులు చనిపోతున్నారని అన్నారు. నేడు విద్యార్థులు చనిపోతున్న ఎందుకు మాట్లాడటం లేదు అన్నారు.ఈ కార్యక్రమంలో వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు పి.డి.ఎస్.యు నగర అధ్యక్ష, కార్యదర్శులు యం.యశ్వంత్,సొంగ సునీల్ కుమార్,ఉపాధ్యక్షుడు వై.శాంతి కిరణ్. ఏ. తేజా. నగర కమిటీ సభ్యులు ఎస్కే.హర్షద్. ఎస్కే గౌస్ స్థానిక ఎస్. పి.డి.బి.టి గవర్నమెంట్ జూనియర్ కాలేజీ కళాశాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# 25 నుండి 27వరకు పట్టిసంలో మహాశివరాత్రి ఉత్సవాలు

## - ఈనెల 29వ తేదీన ఉత్సవ కమిటీ మొదటి సమావేశం



**పోలవరం,మేజర్ న్యూస్:**మహాశివరాత్రి సందర్భంగా పట్టిసం శ్రీవీరేశ్వరస్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులకు విస్తృత సౌకర్యాలు కల్పించే విషయంపై ఈనెల 29వ తేదీ బుధవారం ఉదయం 10 గంటలకు పట్టిసం గ్రామసచివాలయం వద్ద మహాశివరాత్రి ఉత్సవ కమిటీ మొదటి సమావేశం నిర్వహిసున్నట్లు ఉత్సవ కమిటీ చైర్మన్,జంగారెడ్డిగూడెం ఆర్డిఓ ఎం.వి.ం మణ తెలిపారు. మహాశివరాత్రి సందర్భంగా ఫిబ్రవరి 25వ తేదీ నుండి ఫిబ్రవరి 27 వరకు నిర్వహించే మహాశివరాత్రి ఉత్సవ నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షించడం జరుగుతు ందన్నారు.ఈ దృష్ట్యా సంబంధిత అధికారులందరూ సదరు సమావేశానికి హాజరు కావాలని ఆమె కోరారు.

# తప్పని సరిగా హెల్మెట్ ధరించాలి

## - ఓవర్ స్పీడ్ వద్దు




**భీమవరం,మేజర్ న్యూస్:** జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా మంగళవారం శ్రీ ఆదిత్య డిగ్రీ కాలేజీ విద్యార్థులకు, లెక్చరర్లకు,కాలేజీ బస్సు డ్రైవర్లకు అవగాహనా సదస్సు జరిగింది. విద్యార్థులకు సూచనలు, పాటించవలసిన జాగ్రత్తలు గురించి వివరించారు. జిల్లా రవాణా అధికారి టి.ఉమామహేశ్వర రావు మాట్లాడుతూ విద్యార్థులు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని, ఓవర్ స్పీడ్ చేయద్దు అని సూచనలు ఇచ్చారు. విద్యార్థిని విద్యార్థులు చేత ప్రతిజ్ఞ చేయించారు. కేఎస్ యెన్ ప్రసాద్ వాహన తనిఖీ అధికారి గుడ్ సమారిటన్ గురించి ఆడియో,వీడియో ద్వారా వివరించారు. గగరిన్, ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్,ట్రాఫిక్ నియమాల గురించి వివరించారు. ఎఎస్ పి తేజ,అసిస్టెంట్ మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్,ట్రాఫిక్ నిబంధనలను ఇంజనీరింగ్ ముడిపెడుతూ వివరించారు. డాక్టర్ హనుమ లక్ష్మి,ప్రాథమిక చికిత్స గురించి వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎ.అనురాధ విద్యార్థిని విద్యార్థులు, లెక్చరర్లు తీసుకోవలసిన జాగ్రత్తలు సూచించారు. ఎ శ్రీనివాస, యెన్ జి ఓ, భీమవరం విద్యార్థిని విద్యార్థులులకు రోడ్డు మీద ప్రయాణం చేయు సమయంన తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ మావుళ్ళు, వైస్ ప్రిన్సిపాల్ ,అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పాల్గొన్నారు. ఈ అవగాహనా సదస్సులో 200 మంది డిగ్రీ విద్యార్థిని విద్యార్థులు,కాలేజీ బస్సు డ్రైవర్స్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకులు నరసింహమూర్తి ఇంటి పై దాడికి సీపీఎం ఖండన

**ఏలూరు,మేజర్ న్యూస్:** దెందులూరు నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు ఆలపాటి నరసింహమూర్తి ఇంటిపై దాడి చేయడాన్ని సిపిఎం జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎ.రవి ఒక ప్రకటన విడుదల చేశారు. ఎన్నికల సమయంలోనూ అయన పై పలుమార్లు దాడులు జరిగాయని గుర్తు చేశారు. అప్పుడు ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు తెలియజేయడంతో గన్ మ్యాన్‌ను కేటాయించినట్లు తెలిపారు.

మరలా సోమవారం పెదవేగి మండలం ముందూరులోని ఆయన ఇంటిపై దాడి చేసి ఆయన లేకపోవడంతో ఎన్నికల ప్రచార రథాన్ని, కారు అద్దాలను పగలగొట్టి భయాందోళనలో సృష్టించారని, ఆయన భార్యను బెదిరించారని వచ్చిన వార్తల పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. దళితుల స్మశాన భూమి ఆక్రమణ, చెరువు భూమి ఆక్రమణ చేసి కబ్జా చేయడాన్ని ప్రశ్నిస్తున్న ఆలపాటి నరసింహమూర్తి పైన,దళితులపైన దాడులు, దౌర్జన్యాలకు పాల్పడడం సహించరానిదని పేర్కొన్నారు.

ఈ ఘటనపై పోలీసు ఉన్నతాధికారులు దర్యాప్తు చేసి దాడికి పాల్పడిన వారిపై కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. గ్రామంలోని భూ సమస్య విషయంలో పేదలకు,దళితులకు సీపీఎం అండగా నిలుస్తుందని తెలిపారు.

# 2వ తేదీ వరకు కుష్టు వ్యాధిపై సర్వే



**భీమవరం,మేజర్ న్యూస్ :** జాతీయ కుష్టు నిర్మూలన కేంద్రం వారి ఆధ్వర్యంలో పశ్చిమ గోదావరి జిల్లాలో కుష్టు నివారణలో భాగంగా ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ద్వారా ఇంటింటి సర్వే జరుగుచున్నదని జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారి,జిల్లా కుష్ఠ నిర్ములన అధికారి డాక్టర్ బి.భానునాయక్ తెలిపారు.ఈ కార్యక్రమం ఈ నెల 20వ తేదీ నుండి వచ్చే నెల 2 వరకు జరుగుతుందని, అనుమానితులను గుర్తించి నిర్ధారించిన తర్వాత ఉచితంగా మందులు పంపిణీ చేస్తామని అన్నారు. శరీరంపై రాగి రంగులో ఉన్న మచ్చలు,స్పర్శ లేని మచ్చలు, మచ్చలపై చెమట పట్టకపోవడం అరికాలు, చేతులు తిమ్మిర్లు, వేడి, చల్లదనం తెలియకపోవటం మొదలగు లక్షణాలు కలవారు ఆరోగ్య సిబ్బందిని సంప్రదించి తనిఖీ చేయించుకోవలెను, ప్రారంభ దశలో గుర్తిస్తే కుష్టు వ్యాధిని పూర్తిగా నిర్మూలించవచ్చని, అశ్రద్ధ చేస్తే అంగవైకల్యం సంక్రమించవచ్చని తెలిపారు. ఇప్పటివరకు జిల్లాలో 229658 గృహాలు దర్శించి 871 713 మందిని పరీక్షించి, 11 కొత్త కేసులను గుర్తించి మందులు సరఫరా చేయడమైనదని,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ పారా మెడికల్ అధికారులు తెలిపారు.

# గీత కులాలకు 14 మద్యం షాపులు రిజర్వేషన్ నోటిఫికేషన్

**ఏలూరు,మేజర్ న్యూస్:** మద్యం షాపులకు అప్లికేషన్లు కోసం నోటిఫికేషన్ జారీచేసిన జిల్లా ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి ఎ. అవులయ్య. ఫిబ్రవరి 5వ తేదీ సాయంత్రం 5 గం.వరకు ఆన్ లైన్, ఆఫ్ లైన్ ద్వారా ధరఖాస్తులు స్వీకరణ. 6వ తేదీన ధరఖాస్తులు పరిశీలన. జిల్లా కలెక్టర్ వారి ఆధ్వర్యంలో ఫిబ్రవరి 7వ తేదీ ఉదయం 10.గం నుంచి ఏలూరు సురేష్ బహుగుణ పోలీస్ ఇంగ్లీషు స్కూల్ ఆడిటోరియంలో లాటరీలు తీసి లైసెన్స్ లు ఎంపిక చేస్తారు.

అభ్యర్థులు తమ కుల, నేటివిటీ ధ్రువపత్రాలు సమర్పించాల్సి ఉంటుంది. ఒక షాపుకి ఫీజు రూ. 2 లక్షలు.. ఇది నాన్ - రిఫండబుల్ (తిరిగి ఇవ్వబడదు). ఒక అభ్యర్థి జిల్లాల పరిధిలో కేటాయించిన అన్ని షాపులకు అప్లికేషన్లు వేసుకోవచ్చు. ఒక అభ్యర్థికి ఒక షాపు మాత్రమే ఇస్తారు. ఒకటి కంటే ఎక్కువ షాపులు వస్తే ఏదో ఒకటి మాత్రమే ఎంపిక చేసుకోవాల్సి ఉంటుంది. ఈ షాపులు లైసెన్స్ గడువు 2026 సెప్టెంబర్ 30వ తేదీ వరకు ఉంటుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు : డిఆర్ఓ వెంకటెశ్వర్లు




భీమవరం,మేజర్ న్యూస్: జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా స్థాయి గర్భస్థ పూర్వక ,గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్ష కమిటీ సమావేశం,జిల్లా సలహా కమిటీ సమావేశం జిల్లా రెవెన్యూ అధికారి ఎమ్.వేంకటేశ్వర్లు ఆద్వర్యంలో వశిష్ట కాన్ఫరెన్స్ సమావేశం మందిరం నందు జరిగింది. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడైనా స్కానింగ్ సెంటర్ల నందు గర్భిణీ స్త్రీలకు స్కానింగ్ చేసే సమయంలో పుట్టబోయే బిడ్డ లింగ నిర్ధారణ చేసి ఎవరికైనా చెప్పడం చేస్తే పూర్వక అండ్ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షల చట్టం 1994 ,1996 చట్టా ప్రకారం జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆద్వర్యంలో ప్రతి నెల ఈ విషయమై రహస్యంగా డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించడం జరుగుతుందని, ఈ నెలలో కూడా 3 డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించామని తెలిపారు. మొదటి లింగ నిర్ధారణ పరీక్ష చేస్తే మొదటి తప్పు కింద రూ.50వేలు అపరాధ రుసుం,మూడేళ్ల జైలు శిక్ష, రెండవసారి చేస్తే రూ.1లక్ష వరకు,ఐదేండ్లు జైలు శిక్ష ,వైద్యుల మీద నేర నిరూపణ బుజువైతే వైద్యుని రిజిస్ట్రేషన్ రద్దు చేయబడునని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. భాను నాయక్ మాట్లాడుతూ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆద్వర్యంలో ప్రతి నెల ఈ విషయమై రహస్యంగా డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో స్కానింగ్ సెంటర్లు అనుమతుల కొరకు,ఒక స్కాన్ సెంటర్ మూసివేతకు అనుమతుల కొరకు సమావేశం చర్చించడమైనది. ప్రతినెల ప్రోగ్రామ్ అధికారులచే రెగ్యులర్ తనిఖీలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా.దేవ సుధా లక్ష్మి, జిల్లా ఎన్.టి.ఆర్ వైద్య సేవల కోఆర్డినేటర్ డా. ఎస్.కీర్తి కిరణ్ భీమవరం డి.ఎస్.పి. ఆర్. జి. జయ సూర్య, కమిటీ మెంబర్లు డా. ఎమ్ సుబ్బలక్ష్మి, డా. కే. ప్రవీణ్ కుమార్, ఏ. ఓ. డా. భావన, లీగల్ కన్సల్టెంట్ బి. సత్య రవి, ఇండియన్ రెడ్ క్రాస్ సభ్యుడు మల్లేశ్వర రావు,డిప్యూటీ డెమో పి.ఆనంతలక్ష్మి, జిల్లా హెల్త్ ఎడ్యుకేటర్ వి.ఎస్.ఆర్. కే.కుమారి, సందాని, తులసి దేవి తదితరులు పాల్గొన్నారు.